



# కరపత్రం

SINCE 2014

మంగళవారం జూలై 08 2025 | సంపుటి :0 | సంచిక :263 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## ఈ నెల 10న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్:
జులై 10న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయంలో మధ్యాహ్నం రూ.2 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.



2లో..

## ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించబోతున్నాం - మంత్రి కోమటిరెడ్డి

జుక్కల్:
కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. కామారెడ్డి జిల్లాలోని జుక్కల్‌లో పర్యటించిన ఆయన.. పిట్లం మండలంలోని తిమ్మానగర్‌లో రూ.46కోట్లతో నూతనంగా నిర్మించిన హైలెవెల్ వంతెనను ప్రారంభించారు.



# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

» వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం
» వనమహోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై 7:
ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది.



2 లో

## పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

- మరో 8మంది ఆచూకీ లేక బంధువుల ఆందోళన
- అవశేషాలను జల్లెడపట్టి డిఎన్ఎ టెస్టుకు పంపిన అధికారులు
- నేడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన

సంగారెడ్డి,జూలై 7:
పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు దుర్ఘటన జరిగి ఎనిమిది రోజులు దాటినా ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 42 మంది మృత్యువాత పడ్డారు. ఇంకా ఎనిమిది మంది ఆచూకీ లభించాల్సి ఉంది. ఐలా భవన్ వద్ద ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో 18 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.



## కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య నీళ్ల పంచాది..

# బనకచర్ల vs కాళేశ్వరం

» కాళేశ్వరం నీళ్లు ఇడువాలన్న బీఆర్ఎస్
» కన్నెపల్లికి కదనయాత్ర చేస్తామన్న హరీశ్
» రేపు సీడబ్ల్యూసీ నివేదిక బయటపెడ్తానన్న ఉత్తమ్
» ప్రజాభవన్ వేదికగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్
» బనకచర్లకు కేసీఆర్ ప్రభుత్వమే ఓకే చెప్పిందన్న మంత్రి పొంగులేటి
» నీళ్ల చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు

హైదరాబాద్:
రాష్ట్ర రాజకీయాలు నీళ్ల చుట్టూ తిరుగుతున్నాయి. కృష్ణా, గోదావరి నీళ్ల పంచాది నడుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను కలువనున్నారు. ఇందుకోసం అపాయింట్ మెంట్ సైతం తీసుకున్నారు. బనకచర్లకు కేసీఆర్ ప్రభుత్వమే ఓకే చెప్పిందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన ప్రకటన చేశారు.


మిగతాద్ది 2 లో



## ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు.. పరిపాలన కుంటుపడింది - హరీశ్‌రావు

హైదరాబాద్:
ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని, పరిపాలన కుంటుపడిందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం తీరును విమర్శించారు. పంచాయతీ ఎన్నికలు వచ్చాయని రైతుబంధు వేస్తున్నారని చెప్పారు. రైతుబంధును నాట్లు.. నాట్లకు మధ్య కేసీఆర్ ఇస్తే.. రేవంత్‌రెడ్డి ఓట్లు ఓట్లకు మధ్య ఇస్తున్నారని మండిపడ్డారు. గ్రామాల్లో ఎరువులు, యూరియా లభించట్లేదన్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి అమలు చేయట్లేదని విమర్శలు గుప్పించారు.

## వాళ్ల వద్ద అన్ని అస్త్రాలు అయిపోయాయి: ఆది శ్రీనివాస్



హైదరాబాద్:
రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ సెంటిమెంట్ అస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే తెలంగాణను విమర్శించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో బిహార్ తరహా సంస్కృతిని తీసుకువస్తున్నారని ఆక్షేపించారు. భారత రాష్ట్ర సమితి నేతల ఆటలు సాగవన్నారు. భారత రాష్ట్ర సమితి వద్ద ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయని అందుకే తెలంగాణ సెంటిమెంట్‌ను ముందుకు తెచ్చారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చకు రమ్మని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేస్తే కేటీఆర్ పారిపోయారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.




## నాకు మంత్రి పదవి ఇవ్వడమనేది హైకమాండ్ ఇష్టం - దానం నాగేందర్

- జూబ్లీ హిల్స్ లో గెలిచేది కాంగ్రెస్సే
- సీఎంపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడొద్దు
- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్ :
తనకు మంత్రి పదవి ఇవ్వడం, ఇవ్వకపోవడం కాంగ్రెస్ హైకమాండ్ ఇష్టమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఇవాళ గాంధీ భవన్ లో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తనకు మినిస్ట్రీ ఇచ్చినా.. ఇవ్వకపోయినా ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా జూబ్లీహిల్స్ లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి సికింద్రాబాద్ కు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు చైర్మన్ ను నియమించిన కేంద్రం.. ఆఫీసు పెట్టలేదన్నారు.

02

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం.. హైదరాబాద్‌కి చెందిన కుటుంబం సజీవ దహనం




హైదరాబాద్:
అమెరికాలో విషాదం చోటు చేసుకుంది. డల్లాస్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నగరానికి చెందిన కుటుంబ సభ్యులు సజీవ దహనమయ్యారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న శ్రీవెంకట్, తేజస్విని దంపతులు. వారి ఇద్దరు పిల్లలతో కలిసి అమెరికాలోని డల్లాస్‌లో నివాసం ఉంటుంన్న వారి కుటుంబసభ్యుల ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి స్థానికంగా ఉండే బంధువులను కలిసిందేకు కారులో వెళ్లారు. వారిని కలిసి తిరిగి వచ్చే సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది.మృతులు ప్రయాణిస్తున్న కారును ఓ ట్రక్ ఢీకొట్టింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండడంతో కారు పూర్తిగా దగ్ధమైంది. కారులో ప్రయాణిస్తున్న శ్రీ వెంకట్ కుటుంబం సజీవదహనమైంది.ప్రమాదంపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాల గుర్తింపు కోసం ప్రమాదం జరిగిన ప్రాంతంలో సేకరించిన అవశేషాలను ఫోరెన్సిక్ పరీక్షల కోసం ప్రయోగశాలకి పంపించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# సంపాదకీయం

## కాసిన్ని రొట్టెలు



'రొట్టెపై కవిత గట్టేంత సాహసం చేయలేను. కాని మిమ్మల్ని ఆ నిప్పుల పొయ్యి వరకూ రమ్మని ఆహ్వానిస్తాను. అక్కడ తినడానికి సిద్ధమవుతున్న రొట్టెను దర్శించమని, ఆ అద్భుతాన్ని తిలకించమని వేడుకుంటాను' అంటాడొక హిందీ కవి.సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు, ఆకాశహార్మ్యాలు, విమానం టికెట్టులు, లాకర్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, మురుగు పొంగితే ఇష్టరీతిన చుట్టుముట్టినట్టు చేరే అసమంజస ధనం... ఇవి కొందరికి అద్భుతంగా తోచవచ్చు. కాని ఆకలిగొన్నవాడికి పొయ్యి మీద కాలుతున్న రొట్టె కంటే అద్భుతమైనది మరొకటి ఉండదు.ప్రతి పూటా అది అపురూపమే. అందుకే కవి అంటాడు%-% 'ప్రతిసారీ ఇంతకు ముందు కంటే మరింత రుచిగా ఉంటుంది. ప్రతిసారీ ఇంతకు ముందు కంటే ఎంతో గుండ్రంగా అగుపిస్తుంది. ఆకలి గురించి అగ్ని పలికే గొప్ప వాంగ్మూలం కదా రొట్టె'....బైబిల్‌లో రొట్టె కేవలం రొట్టె కాదు. జీవితానికి సంకేతం. జీవితానికి ఏమి కావాలి? పంచడం... పంచుకు తినడం తప్ప. 'ప్రభూ... వారిని ఇంటికి వెళ్లమని చెప్పు. వాళు వెళితే వారి వారి రొట్టెలు సంపాదించుకు తినగలరు' అని శిష్యులు ఏసు ప్రభువుకు చెబుతారు. అప్పటికే వారంతా ఎడారి వంటి ప్రాంతంలో ఉన్నారు. ఏసు వెంట ఐదు వేల మంది ఉన్నారు ఆయన ఆరాధనలో. వారంతా ఇళ్లకు వెళ్లి రొట్టెలు ఎప్పటికి తినాలి? 'మన వద్ద ఏం ఉన్నాయి?'... 'ఒక బాలుడి బుట్టలో ఐదు రొట్టెలు, రెండు చేపలు'.... కరుణామయుడి హృదిలో సాటి మనిషి ఆకలి పట్ల ఎంతటి కరుణ ఉంటుందంటే ఆ ఐదు రొట్టెలు, రెండు చేపలే ఐదువేల మందికి సరిపోతాయి.పరిమళా సోమేశ్వర్ రాసిన 'రొట్టె కోసం' అనే కథలో ఆకలిగొన్న పేదబాలుడు ఇంటింటికీ తిరుగుతూ రొట్టె కోసం అంగలారుస్తాడు. ఒక డబ్బున్న మహిళ రోజూ రొట్టెలు చేసి కాకులకు వేయడం వాడికి తెలుసు. ఆ రోజున కాకులకు బదులుగా తను దక్కించుకోవాలని ప్రయత్నిస్తే ఆ మహిళకు ఎంత కోపం వస్తుందో. 'ఛో... వెధవా' అని తరిమి కొడుతుంది. కాకులకు వేస్తే పుణ్యంగాని ఇలాంటి వెధవలకు వేస్తే ఏం పుణ్యం? వివిన మూర్తి రాసిన 'రొట్టె ముక్క' అనే కథలో కడుపుతో ఉన్న దళితురాలికి రొట్టె ముక్క తినాలని మనసులో పడుతుంది. మినపరొట్టె. ఆ చిన్న కోరిక తీరడం, తీరకపోవడం వెనుక జాతుల దోపిడి అంతా ఉంది.మనుషుల్ని దొంగలుగా మార్చడం రొట్టె ప్రధానంగా చేసే పని. విక్టర్ హ్యూగో ప్రఖ్యాత నవల 'లే మిజరబుల్స్'లో ప్రధాన పాత్ర జీన్ వాల్‌జీన్ రొట్టెను దొంగిలించడంతో ఆ నవల తర్వాతి ఘటనలన్నీ రూపు కడతాయి. జీన్ వాల్‌జీన్ రొట్టెను దొంగిలించింది కుటుంబం ఆకలి తీర్చడం కోసం. గమ్మత్తు ఏమిటంటే ఈ నాగరిక ప్రపంచపు నిర్మాణమంతా రొట్టెను న్యాయంగా దక్కనీకపోవడంపై ఆధారపడి ఉంది. ఇచ్చే చేయి ఒకరిదిగా పుచ్చుకునే చేయి మరొకరిదిగా ఉంచడం వల్ల ప్రపంచంలోని కొద్దిపాటి కుబేర సంతతి బతుకు ఈడ్చగలుగుతుంది.ఈ కుబేరులు కుబేరుల్లా ఉండటానికి మొదట జనానికి రొట్టె లేకుండా చేస్తారు. జనం రొట్టె తినే పరిస్థితిలో ఉంటే గనక యుద్ధాలు తెచ్చి ఇళ్లనూ, వంటగృహాలను ధ్వంసం చేస్తారు. రొట్టెకై అలమటించి జనం చస్తున్న సమయాల్లో కుబేరుల ఇళ్లలోని చలినెగళ్లు మరింత ఎర్రగా నాల్కలు సాచి వెచ్చదనం ఇస్తాయని వారూ వీరూ చెప్పడమే! 'తిండి లేని పిల్లలున్న దేశంలో పాలు నల్లగా ఉంటాయి. పిల్లలకు తిండి లేని దేశాల్లో రొట్టెలు రాళ్లలా ఉంటాయి' అని రాస్తాడు వాడ్రేవు చినవీరభద్రుడు. నక్సలైటు పేరుతో అమాయకుణ్ణి తెచ్చి, ఇంటరాగేషన్ పేరుతో నాలుగు రోజులుగా ఆకలికి మాడుస్తుంటే తన వద్ద ఉన్న రొట్టెలను అతడికి రహస్యంగా పెట్టడం గురించి కన్నీళ్లతో రాస్తారు సత్యమూర్తి అలియాస్ శివసాగర్. 'రొట్టె చేసేందుకు రైతు శ్రమిస్తున్నాడు. రొట్టెతో ఆకలి తీర్చుకునే సామాన్యుడు శ్రమిస్తున్నాడు. కాని రొట్టెతో ఆడుకునే పెద్దమనుషులు పెద్దలసభలో కూచుని ఉన్నారే' అని సుధామా పాండే ధూమల్ రాసిన ప్రఖ్యాత కవిత 'రోటీ ఔర్ సన్సద్' ఆలోచనలను రేకెత్తిస్తూనే ఉంటుంది.స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత కూడా 80 కోట్ల మందికి రొట్టెగ్రాసం ఇస్తున్నామని చెప్పుకుంటున్న ఈ దేశంలో ఆ స్థితిని యథాతథంగా ఉంచడానికి కారణం తగిన సాహిత్యం పుట్టడానికే కాబోలు. లేకుంటే మనకేం తక్కువ.జూలై 6 నుంచి నెల్లూరులో రొట్టెల పండగ మొదలయ్యింది. అనేక రాష్ట్రాల నుంచి లక్షలాది మంది పాల్గొని అక్కడి 'బారా షహీద్ దర్గా' వద్ద వున్న చెరువులో మోకాటి లోతున దిగి ఒకరి నుంచి మరొకరు రొట్టెలు మార్చుకుంటారు. ఏం రొట్టెలు అవి? 'సంతానం రొట్టె', 'సౌభాగ్యం రొట్టె', 'ఆరోగ్యం రొట్టె', 'ఉద్యోగం రొట్టె', 'సొంతింటి రొట్టె', 'పెళ్లి రొట్టె', 'చదువు రొట్టె'.... అందరివీ చిన్న చిన్న కోరికలు... చిన్న చిన్న ఆశలు... చిన్న చిన్న ఆకాంక్షలు.... ప్రపంచంలోగాని, ఈ దేశంలోగాని, ఏ నైసర్గికతలోగాని కోటాను కోట్ల సామాన్యులకు ఇంతకు మించిన కోరికలు ఉండవు. వారంతా 'దో వక్త్‌కీ రోటీ' దొరికి జీవితం చీకూ చింతా లేకుండా గడిచిపోతే చాలనే కోరుకుంటారు.ఈ మందభాగ్యులను పాలించడానికి కర్కశత్వం అవసరమా? కరుణ సరిపోదా?

## పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

మొదటిపేజీ తరువాయి

ప్రమాద సమయంలో 143 మంది ఉండగా 61 మంది ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. మొత్తం 14 మంది కార్మికులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటికే 70కి పైగా మానవ అవశేషాలను డీఎన్ఏ రిపోర్టు కోసం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. కాగా.. సిగాచి పరిశ్రమను సందర్శించిన హైలెవల్ కమిటీ- ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించింది. ఈ కమిటీ సభ్యులు గత శుక్రవారం ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయం, కార్మికులు ఎంత మంది ఉన్నారు, పేలుడు జరగడానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అలాగే పరిశ్రమలో భద్రతా ప్రమాణాలపై కంపెనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరకు సేఫ్టీ రూల్స్ పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు- ప్రాథమికంగా నిర్ధారించిన కమిటీ సభ్యులు ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేసింది.పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఆచూకీ లభించని కార్మికులు ఏమయ్యారో తెలియని పరిస్థితి. రెస్క్యూ బృందాలు కర్మాగారంలో భవనాల శిథిలాల తొలగింపు వేగవంతం చేసినా ఫలితం దక్కడం లేదు. దీంతో తమ వారి కోసం కార్మికుల కుటుంబసభ్యుల రోదనలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికుల ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రమాదం జరిగి 8 రోజులవుతున్నా.. రాహుల్, రవి, వెంకటేశ్, ఇర్ఫాన్, విజయ్, అఖిలేశ్, జస్టిన్, శివాజీల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ఐలా సెంటర్ వద్ద తమ వారి కోసం కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. చివరి చూపైనా దక్కుతుందేమోనని ఆశతో వారు రోజు ఇక్కడికి వస్తున్నారు. గల్లంతైన ఎనిమిది మంది విషయంలో డీఎన్ఏ రిపోర్టులు కీలకంగా మారనున్నాయి. 70కి పైగా నమూనాలను డీఎన్ఏ రిపోర్టుల కోసం అధికారులు పంపారు. మరోవైపు మంగళవారం పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం రానుంది. ఘటనా స్థలాన్ని ఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎస్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

## కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య నీళ్ల పంచాది.. బనకచర్ల జం కాళేశ్వరం

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం పక్క రాష్ట్రంతో లాలూచీపడి కృష్ణ పరివాహక ప్రాంత రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని వ్యాఖ్యనించారు. ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోబోమని, తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ కన్నెపల్లి పంపులు స్టార్ట్ చేయాలని డిమాండ్ చేస్తోంది. మేడిగడ్డతో సంబంధం లేకుండా కన్నెపల్లి పంప్ హౌస్ లను ఆన్ చేస్తే రెండు టీఎంసీలు వాడుకునేందుకు వీలుంటుందని చెబుతోంది. వారం రోజుల్లో ప్రభుత్వం కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయకపోతే మేమే కన్నెపల్లి వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం. కేసీఆర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి వెళ్తామని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. దీనికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటరే ఇచ్చారు. కాళేశ్వరం పై నేషనల్ డ్యాం సెక్యూరిటీ అథారిటీ ఏం రిపోర్ట్ ఇచ్చింది..? అందులో ఏముందో చెప్పేందుకు ఏకంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కే రెడీ అయ్యారు. ప్రస్తుత కాళేశ్వరం పరిస్థితిని చూపించేందుకూ సిద్ధమయ్యారు. కృష్ణ జలాల దోపిడీకి అవకాశం ఇచ్చిందెవరు..? ఎవరు.. ఎప్పుడు సంతకం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించిందెవరు..? అన్నది తేల్చేస్తానంటున్నారు. దీంతో రాష్ట్రంలో వాటర్ హీట్ కొనసాగుతోంది.

## నాకు మంత్రి పదవి ఇవ్వడమనేది హైకమాండ్ ఇష్టం

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ ను కేటీఆర్ స్వీకరించాని, సీఎంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడొద్దనిఇ అన్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన గ్రామస్థాయి సదస్సు ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్తానని, ముందుగా తన సెగ్మెంట్ లోనే నిర్వహించాలని కోరుతానని దానం చెప్పారు.

## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

మొదటిపేజీ తరువాయి

ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-oదని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

## ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించబోతున్నాం

మొదటిపేజీ తరువాయి

అనంతరం బిచ్కుంద నుంచి డోంగ్లి మండలం వరకు నూతనంగా రూ.13.20కోట్లతో నిర్మించనున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు."అభివృద్ధి అంటే హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడమే కాదు.. వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి చెందినప్పుడే అసలైన అభివృద్ధి. భారత రాష్ట్ర సమితి అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించబోతోంది. జుక్కల్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం సుమారు రూ.220 కోట్లు కేటాయించాం. ఇతర పనుల ప్రారంభోత్సవం కోసం మళ్లీ జుక్కల్‌లో పర్యటిస్తా"అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. మంత్రి వెంటన జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు, ఎంపీ సురేశ్ షెట్కర్, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తదితరులున్నారు.

## మహిళా స్వయంసహాయక గ్రూపుల బీమా

### ప్రమాద బీమాపథకం పొడిగిస్తూ ఉత్తర్వులు

మహిళా స్వయం సహయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొనసాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు- తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది.ప్రమాదవశాత్తూ మరణించిన ÷ూఐఏ సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది. కష్టకాలంలో కుటుంబాలకు భరోసాగా ప్రమాద బీమా ఉంటుంది. ఇప్పటికే 409 మందికి రేవంత్ ప్రభుత్వం ప్రమాద బీమా మంజూరు చేసింది. ప్రమాద బీమా ఇస్తున్న ధీమాతో ÷ూఐఏలో మహిళలు చేరుతున్నారు. ఇప్పటి వరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఈ నేపథ్యంలోనే ప్రమాద బీమాను మరో నాలుగేళ్ల పాటు- పొడగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంతం

**- కేంద్రమంత్రి మన్సూఖ్‌తో భేటీ**
**- క్రీడా యూనివర్సిటీ తదితర అంశాలపై చర్చ**

ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించినట్లు- సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్నట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు- సమాచారం.

## జ్యోతి మల్హోత్రాకు కేరళ రాచమర్యాదలు

**- పర్యాటక ప్రభావశీలుల జాబితాలో ఎంపిక**
**- ఆర్‌టిఐ ద్వారా బయటపడ్డ నిజం**

పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన వార్త మరోసారి జాతీయ స్థాయిలో రచ్చ చేస్తోంది. కేరళ రాష్ట్రంలో ఆమెకు రాచమర్యాదలు జరిగినట్లు-గా తాజాగా ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కేరళను ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రోత్సహించడానికి ఎంపిక చేసిన 41 మంది ప్రభావశీలుల జాబితాలో జ్యోతి కూడా ఉండడం విశేషం. కేరళ ప్రభుత్వం ఆమెకు నిధులు సమకూర్చినట్లు-గా ఆర్టీఐ విచారణలో వెల్లడైంది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈమె పాకిస్థాన్‌కు గూఢచర్యగా పని చేసినట్లు-గా గుర్తించారు. పాకిస్థాన్ అధికారులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరిగినట్లుగా కనిపెట్టారు. అంతేకాకుండా వాళ్ల మద్దతుతో మూడు సార్లు పాకిస్థాన్‌ను కూడా చుట్టివచ్చింది. అక్కడ ప్రత్యేక ఏర్పాటు- కూడా చేశారు. ఇక తాజాగా ఆమెకు సంబంధించిన వార్త కలకలం రేపుతోంది. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు కేరళ ప్రభుత్వం 41 మంది ఇన్‌ఫ్లుయెన్సర్లను నియమించుకుంది. అందులో జ్యోతి మల్హోత్రాను కూడా ఎంపిక చేసి ఆమెకు ట్రావెల్, భోజన వసతులు కల్పించింది. వీడియోలు తీసుకునేందుకు ఆమెకు ప్రత్యేక మనుషులను కూడా ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. సమాచార హక్కు చట్టం కింద ఈ విషయం వెలుగులోకి వచ్చింది.తాజాగా ఈ వ్యవహారంపై రచ్చ రేపుతోంది. ప్రభుత్వంపై విపక్షాలు మండిపడుతున్నాయి. పరిశీలన లేకుండా ఒక విదేశీ గూఢచారిని ఎలా నియమించుకుంటారని ఆరోపించాయి. ఇక ప్రతిపక్షాల విమర్శలపై కేరళ పర్యాటక మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ స్పందించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఇతర ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు- జ్యోతిని కూడా ఆహ్వానించినట్లు- చెప్పారు. ఇది కేరళ పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతోనే చేసిన ప్రయత్నమన్నారు. మంచి ఉద్దేశంతో చేసిన కార్యక్రమమని.. కానీ ఆమె గూఢచారి అని ముందుగా తెలుసుకోవడం ఎవరికీ సాధ్యపడదన్నారు.జ్యోతి మల్హోత్రా... కేరళలో కొచ్చి, కన్నూర్, కోజికోడ్, అలప్పుజ, మున్నార్, తిరువనంతపురం ప్రాంతాలను సందర్శించింది. ఈ వీడియోలను తన యూట్యూబ్ ఛానల్‌తో పాటు- పలు సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫారాల్లో షేర్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మే నెలలో ఆమెను అరెస్టు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందు జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌ను సందర్శించినట్లుగా పోలీసుల విచారణలో తేలింది.

## దలైలామాకు భారతరత్న ఇవ్వాలి

దలైలామా భారతరత్న నామినేషన్‌కు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టేందుకు పదిమంది సభ్యుల కమిటీ ఏర్పాటయింది. ఇంతవరకూ వివిధ పార్టీలకు చెందిన సుమారు 80 మంది ఎంపీల సంతకాలను సేకరించింది. రాబోయే రోజుల్లో దీనిని ప్రధాన మంత్రికి, రాష్ట్రపతికి సమర్పించనుంది. దీనిపై రాజ్యసభ ఎంపీ సుజీత్ కుమార్ మాట్లాడుతూ, దలైలామాకు భారతరత్న ఇవ్వాలని కోరుతూ 80 మంది ఎంపీలు విజ్ఞానపత్రంపై సంతకాలు చేశారని, 100 మంది ఎంపీల సంతకాలు పూర్తికాగానే దానిని సమర్పిస్తామని చెప్పారు. సంతకాలు చేసిన వారిలో విపక్ష పార్టీల ఎంపీలు సైతం ఉన్నారని చెప్పారు. దలైలామాకు భారతరత్న ఇవ్వాలంటూ చేపట్టిన సంతకాల ప్రచారానికి పలువురు ఎంపీలు ముందుకు రాగా, కొందరు తమ ప్రచారానికి మద్దతు తెలుపుతూ వీడియో సందేశాలు పంపారని తెలిపారు. పార్లమెంటు- ఉభయసభలను ఉద్దేశించి దలైలామా మాట్లాడేందుకు అనుమతించాలని కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ స్పీకర్లకు లేఖలు రాయనున్నట్టు- చెప్పారు. బౌద్ధమతాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు హిమాచల్‌ప్రదేశ్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రపంచ దేశాల నుంచి వేలాదిగా బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు. ఇదిలావుంటే భారత్-చైనా మధ్య ఇటీవల కాలంలో దలైలామా వారసుడి అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా 90వ జన్మదిన వేడుకలు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో అట్టహాసంగా జరగ్గా.. ప్రధాని నరేంద్రమోదీ శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే జన్మదిన వేడుకలకు భారత ప్రతినిధులు హాజరయ్యారు. వీటిపై చైనా అభ్యంతరం వ్యక్తంచేసింది. టిబెట్ సంబంధిత అంశాలపై బీజింగ్ అభిప్రాయాలను న్యూదిల్లీ పరిగణనలోకి తీసుకోవాలని వ్యాఖ్యానించింది. దలైలామాకు మోదీ శుభాకాంక్షలు చెప్పడంపై మీడియా అడిగిన ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. టిబెట్ సంబంధిత వ్యవహారాలపై చైనా వైఖరి స్థిరంగా, స్పష్టంగా ఉంది. ఇది అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.

# ప్రజా సేవలో ఆటో డ్రైవర్ల పాత్ర అపారం

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవిని మేడిపల్లి హనుమాన్ ఆటో యూనియన్ నూతన కమిటీ సభ్యులు సోమవారం కలిశారు.ఈ సందర్భంగా యూనియన్ నూతన ప్రెసిడెంట్ ఎ. చంద్రారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎం. డి. రహీమ్ తమ ఎన్నికల వివరాలను తుంగతుర్తి రవితో పంచుకున్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఆటో యూనియన్ల ఉనికి ప్రజల దైనందిన జీవితంలో కీలకమని, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఆటో డ్రైవర్ల పాత్ర అపారమని ప్రశంసించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం తలపై నుంచి వెళ్లిన లారీ



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీపై వెళ్తూ ఓ వ్యక్తి అదుపుతప్పి జారిపడ్డాడు.అదే సమయంలో అటువైపుగా వస్తున్న లారీ అతడి తలపైనుంచి వెళ్లింది. దీంతో అతడు స్పాట్ లోనే మృతి చెందాడు.మృతుడు నారపల్లికి చెందిన షేక్ బాసిత్(44)గా గుర్తించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 వార్షికోత్సవం సంబరాలు

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు..
- సామాజిక న్యాయం వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఎమ్మార్పీఎస్ సేవలు ప్రశంసనీయం..
- ఎమ్మార్పీఎస్ నాయకులు మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య..

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జులై 7,**

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31 వ వార్షికోత్సవం సందర్భంగా, బోయిని సమ్మయ్య మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో, ఎమ్మార్పీఎస్ నాయకులు బోయిని సమ్మయ్య జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మరియు మహా కల ప్రదర్శన నిర్వాహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ హాజరయ్యారు. తదనంతరం పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ పుట్టిన రోజు






వేడుకలు చాలా ఘనంగా జరుపుకున్నారు. కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి యం.ఆర్.పి.ఎస్. చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు అంబాల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ కోరపల్లి గిరవేన ఓదెలు, వెంకటేశ్వర్ల పల్లి ఉపసర్పంచ్ పోల్సాని శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్ బండారి రాజకుమార్, బుడగ జంగం జిల్లా నాయకులు రేపెల్లి వెంకటేష్, నేతకాని సంఘం నాయకులు కొండు బిక్షపతి, హమాలి సంఘం నాయకులు బండారి శ్రీధర్ , బిజెపి నాయకులు రెంటాల మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘం కొత్తగట్టు సంపత్ , మైనాటి నాయకుడు ఎండి రహీం, యాదవ సంఘం అధ్యక్షులు గిరవేన సతీష్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని అంకుస్ మాట్ల సంజీవ్ కుమార్, నాగిళ్ల ఓంకార్, గాజుల అర్జున్, పుల్లూరి రాజు, అన్ని సంఘాల నాయకులు మరియు అన్ని పార్టీ లా నాయకులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పాలిట వరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.

**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్.**

400 మందికి 04 కోట్ల రూపాయల రూపాయలు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ పథకానికి ఖర్చు చేశాం.పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.10 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి 18 నెలల్లో పూర్తి చేసి చూపిస్తున్నాం.ప్రజా పాలనకు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత.పేదింటి ఆడబిడ్డల పాలిట వరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా చెక్కులు పంపిణీ కార్యక్రమంలో హవేలిఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక, సంబంధిత ప్రజా ప్రతినిధులు ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ హవేలీ ఘన్పూర్ మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీలో భాగంగా 25 కుటుంబాలకు 25 లక్షల 2900 రూపాయలు అందించడం జరిగింది అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు ఎంతగానో





ఉపయోగపడతాయని చెప్పారు.ఇంతకుముందు 10 ఏళ్ల క్రితం మైనంపల్లి హనుమంతరావు గారు ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలను గత పాలకులు మేమే చేసినాము అని అబద్ధ మాటలతో కాలయాపన చేశారని , నియోజకవర్గంలో ప్రజలు ఎలా ఉన్నారు, ఏమి తింటున్నారు వారి యోగక్షేమాలు చూసే నాధుడే లేకుండా ఉండే , అని అదేవిధంగా తెలంగాణను అప్పులు పాలు , ఆగం పట్టించింద్రు, గత 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు రాలేదని, ఇండ్లు, దళిత బంధు పేరిట కాలాన్ని గడుపుతూ ప్రజా సంక్షేమమే మరిచితిరని ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రి మెదక్ నియోజకవర్గంలో ఏడుపాయల అమ్మ వారి టెంపుల్ కు ఒక్కసారి కూడా వచ్చిన పాపాన పోలేదని, మన ప్రజా ప్రభుత్వం ఏడుపాయల అమ్మవారి ఆలయం, మెదక్ చర్చి అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం, ఏర్పడి 18 నెలల్లోనే మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వేల కోట్ల రూపాయలు ప్రజల సేవా సంక్షేమ కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారని,సన్న బియ్యం ఇస్తూనే రాష్ట్రవ్యాప్తంగా 25 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు.రైతు భరోసా రైతు బీమా , సన్న బియ్యం, ఆర్టీసీ మహాలక్ష్మి పథకం పటిష్టంగా అమలు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రైల్వే ప్లాట్ ఫాం పై కాన్పు చేసిన డాక్టర్

సంజయ్ సింగ్, గ్రౌండ్ జీరో సే పత్రిక సౌజన్యంతో రైలులో వెళుతున్న గర్భిణికి అకస్మాత్తుగా పురిటినొప్పులు రావడంతో ఓ యువ ఆర్మీ వైద్యుడు అందుబాటులో ఉన్న హెయిర్ క్లిప్పు, పాకెట్ కత్తి సాయంతో రైల్వే ప్లాట్ఫాం మీద ఆమెకు ప్రసవం చేశారు.ఉత్తరప్రదేశ్లోని ఝాన్సీలో శనివారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. పన్వేల్ నుంచి గోరఖ్ పూర్ కు రైలులో వెళ్తున్న గర్భిణిని అత్యవసర వైద్యసాయం కోసం ఝాన్సీ స్టేషనులో దించారు.అదే సమయంలో హైదరాబాద్ కు వెళ్లేందుకు మరో రైలు కోసం ఎదురుచూస్తున్న ఆర్మీ వైద్యాధికారి మేజర్ డాక్టర్ రోహిత్ బచ్వాలా పరిస్థితిని గమనించి రైల్వే మహిళా సిబ్బంది, స్థానిక మహిళల సాయంతో గర్భిణికి



ప్లాట్ ఫాంపైనే సురక్షితంగా ప్రసవం చేశారు.పండంటి ఆడపిల్ల పుట్టింది.బొడ్డుతాడును బిగించడానికి హెయిర్ క్లిప్పు వాడానని, బిడ్డ ఆరోగ్యం స్థిరంగా ఉందని నిర్ధారించుకున్నాక పాకెట్ కత్తితో దానిని కత్తిరించినట్లు వివరించారు.అవసరం లో ఆదుకోవాలన్న స్పృహ ఉండాలే కానీ అన్ని అలా కలిసొస్తాయి. ఇలాంటి ధర్మాత్ములు ఉన్నారు కాబట్టే ఈ భూమి సురక్షితంగా ఉందని అక్కడ ఉన్న వారందరూ డాక్టర్ ను ప్రశంసించారు.

# మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ప్రపంచ జోనోసిస్ దినోత్సవం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**

మెట్‌పల్లి పట్టణంలోని పశువైద్య ఆసుపత్రిలో సోమవారం ప్రపంచ జోనోసిస్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు వెల్ముల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ... 1885 జూలై 6న ఫ్రెంచ్ శాస్త్రవేత్త లూయిస్ పాస్చూర్ రెబిస్ టీకా ఇచ్చిన రోజును గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు.

**సభ్యులు జైపాల్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.**

# కోరుట్లలో బాలిక హత్య కేసు హంతకురాలు పిన్ని అరెస్ట్

**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**



జగిత్యాల జిల్లా కోరుట్లలో ఐదేళ్ల బాలిక హితిక్ష హత్య కేసులో హంతకురాలైన పిన్ని అరెస్ట్ అయింది. బాలిక పిన్ని మమతను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.పక్కింట్లో హితిక్షను పిన్ని మమత హత్య చేసి డ్రామా ఆడినట్లు పోలీసులు తేల్చారు.ఆడుకోవడానికి వెళ్లిన బాలికను పక్కింట్లోకి తీసుకెళ్లి బాత్రూంలో గొంతుకోసి చంపినట్లు నిర్ధారించారు.బాలిక తల్లిపై ఉన్న అసూయతోనే హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు.చిన్నారిని చంపింది స్వయానా పిన్ని అని పోలీస్ విచారణలో తేలింది.తోటికోడలి పెత్తనం తట్టుకోలేకే చిన్నారిని తన పిన్ని హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడయ్యింది.ఆకుల రాము-నవీన దంపతుల కుమార్తె హితిక్ష.ఎప్పటి మాదిరిగా శనివారం పాఠశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి ఆరుబయట తోటి పిల్లలతో కలిసి ఆడుకున్న హితిక్ష ఆడుకుంటున్నది.ఆ సమయంలో షాపింగ్ నిమిత్తం చిన్నారి తల్లి నవీన్ బయటికి వెళ్ళింది.ఇదే అదనుగా హితిక్షను చంపడానికి పాప పిన్ని మమత ప్లాన్ వేసినట్లు సమాచారం.ఒక కత్తి, ఒక కట్టర్ ఉపయోగించి హితిక్ష గొంతుపై విచక్షణారహితంగా పొడిచి చంపినట్లు పోలీసులు తేల్చారు. అనుమానం వచ్చిన పోలీసులు. చివరికి సీసీ ఫుటేజ్ పరిశీలించగా, ఆ సమయంలో పాప పిన్ని ఇంటికి వచ్చినట్లు గుర్తించారు.పసి పాప పిన్ని అయిన హంతకురాలు మమతను,పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చూపించారు

# బృందావనం గోశాలకు విరాళం



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణ వాస్తవ్యులు కటుకం రాజయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి కటుకం లక్ష్మీబాయి 15 రోజుల గో గ్రాసం, గోసేవ నిమిత్తం రూ. 2016/-లు సోమవారం సమర్పించారు.అంబటి శ్రీనివాస్ గురుస్వామి అధ్యక్షులు మరియు కార్యవర్గం, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ద్వారా ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

# మెట్ పల్లిలో వన మహోత్సవ కార్యక్రమం

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**



"మార్పు అభివృద్ధికి మలుపు" నినాదంతో 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెట్ పల్లిలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం 5వ వార్డులో నేషనల్ హైవే పెద్ద గుండు సమీపంలో 300 మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాన్ని మెట్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో చేపట్టారు.మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా అందరినీ కోరుతున్నామని అన్నారు.

# గంగనాల ఆయకట్టు నీటి విడుదల



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గోదావరి నది తీరాన ఉన్న గంగనాల ఆయకట్టు నీటిని అదివారం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ గుమ్మల గంగన్న,యమాపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్నతో పాటు నాయకులు దేశెట్టి రాజరెడ్డి, నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం, అసతి పెద్ద రాజం, అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు దుంపెట మహేష్ పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జూలై 08 2025

## రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి



**కరపత్రం ప్రతినిధి వేములవాడ జూలై 7**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడెమొక్కులు చెల్లించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఇన్స్పెక్టర్ ఎన్ .రాజేందర్, గొట్టం గిరి ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రజావాణికి 61 ఫిర్యాదులు





**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. భూ సమస్యలు- 29. ఇందిరమ్మ ఇండ్ల కొరకు -07, పింఛన్లు -04, ఇతర సమస్యలు -21 జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ నగేష్, డి.ఆర్.ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు 03 రోజుల జైలు శిక్ష:

**- రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు...**



**కరపత్రం ప్రతినిధి పెద్దపల్లి జిల్లా జూలై 07:**
మద్యం సేవించి వాహనాలు నడిపి రెండవ సారి పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులకు కోర్టు 3 రోజుల జైలు శిక్ష విధించినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తమ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ఉండగా, పట్టుబడ్డ 10 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా, వారికి 16,000/- రూపాయల జరిమానా విధించారు. వీరిలో ఇద్దరు వ్యక్తులు రెండవసారి పట్టుబడగా ఆ వ్యక్తులకు 03 రోజుల జైలు శిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందనీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, ఈ సందర్భంగా వారు కోరారు.

# - పని గంటల పెంపు జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలని కోరుతూ

- జీవో 282 తో నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు.
- జీవో ను వెంటనే రద్దు చెయ్యాలి.
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.





**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
పని గంటల పెంపు జీవో నెంబర్ 282 రద్దు చేయాలని నర్సాపూర్ లో జీవో నంబర్ తో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దుకాణములు మరియు స్థాపనాల చట్టం 1988లో సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జులై 5న జీవో నెంబర్ 282ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దీని ద్వారా 10 దినాన్ని చట్టబద్ధం చేసిందని అన్నారు. ఈ జీవో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు లాభాల కోసమే ఉద్దేశించబడిందని అన్నారు. ఈ జీవో అమలు అయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారని అయిన మండిపడ్డారు. జీవోలో 10 గంటల పని దినం అని చెబుతూ వారంలో 48 గంటల పని దినం మించరాదని పేర్కొన్నది. అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలకు మించకుండా ఉండాలని తెలిపిందనీ అన్నారు. ఈ జీవో ద్వారా సులభతర వ్యాపారులకు దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంది. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్న తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలకు చేకూర్చదని అన్నారు. కార్మిక రంగంలో సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను అమలు చేయడానికి అమలు చేస్తున్న సందర్భంలో లేబర్ కోడ్ లో ప్రతిపాదించిన పది గంటల పని దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 రూపంలో ముందుకు తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవో నెంబర్ 282ను తక్షణమే రద్దు చేయాలని లేకపోతే జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాఘభూషణం, గోవర్ధన్, యాదగిరి, అశోక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతు కంట కన్నీరు...

- సాగునీరు అందించక రైతులను అరిగోస పెడుతున్న రెవంత్ సర్కార్
- కన్నెపల్లి పంప్ హౌజ్ నీటిని ఎత్తిపోసి పంటపోలాలకు సాగునీరు అందించాలి
- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మేకు పూర్తి మద్దతు
- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్




**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 07:**
కాంగ్రెస్ పాలనలో పంటపోలాలకు సాగునీరు అందక రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు... రెవంత్ సర్కార్ రైతులను అరిగొస పెడుతూ వారి కళ్లలో కన్నీరు నింపుతున్నారని కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి నీళ్లను ఎత్తిపోసి పంటపోలాలకు సాగునీరు అందించాలని లేదంటే నీళ్ల కోసం మరో ఉద్యమం చెస్తమని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హెచ్చరించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ హాయంలో ఎంత గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో రెండు ఫిలర్లు కుంగయని సాకుచూపి ఇప్పటికీ వరకు ఎలాంటి మరమత్తులు చేయడంలేదన్నారు. కేవలం కేసీఆర్ ను బాదనాం చేయాడానికే బిఆర్ఎస్ పార్టీ పై బురదచల్లడానికి రైతులకు సాగునీరు అందించక ఇబ్బందులు పెడుతున్నరని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి పంపింగ్ మెదలుపెట్టి సుందిళ్ల అన్నారం బ్యారేజీలో నీటిని నిల్వ చేయాలని లేదంటే మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సింగరేణి సంస్థను పైవేటీకరణ చేసేందుకు కుట్రలు చేస్తున్నరని, ఈ నెల 9న కార్మిక సంఘాల జె.ఎ.సి తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మేకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, బోడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, నీరటి శ్రీనివాస్, పిల్లి రమేష్, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, దొమ్మేటి వాసు, ఇరుగురాళ్ల శ్రావన్, జిట్టవేన ప్రశాంత్, బుర్ర వెంకటేష్, కొడి రామకృష్ణ, ఆవునూరి వెంకటేష్, చింటూ, యాసర్ల తిమ్మెతి, రామరాజు కిరన్ జీ, నిమ్మరాజుల రాజు, బచ్చాల రాములు, కర్రీ ఓదేలు రాయమల్లు పాల్గొన్నారు.

# తినుబండారాలు తయారుచేసే బేకరీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి







**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జులై 7**
జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్లో గల రాయల్ బేక్స్ లో తిను బండారాల పై ఎలాంటి తయారీ, ఎక్స్పైర్ తేదీలు లేని తినుబండారలను విక్రయిస్తూన్న బేకరీ పై చర్యలు తీసుకోవాలి. తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ జమ్మికుంట పట్టణానికి రోజు వేలాదిమంది విద్యార్థులు, వివిధ రకాల ప్రజలు పనుల నిమిత్తం వస్తూ ఉంటారు. స్నాక్స్ రూపకంగా ఆకలి తీర్చుకునేందుకు బేకరీ కి వెళ్తే తినుబండారాలపై ఎలాంటి తయారు చేసిన తేదీ ఎక్స్పైర్ అయ్యే తేదీలు లేకుండా అమ్ముతున్నారని అన్నారు. ఇలాంటి అమ్మకాల వల్ల పేద ప్రజలు,విద్యార్థుల ఆరోగ్యాలు, రోగల బారినపడుతున్నరు అలాగే ఆసుపత్రిలో పాలవుతారని అన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ స్థానిక ఎమ్మార్వో ఫుడ్ ఇన్స్పెక్టర్ స్పందించి, తనిఖీలు నిర్వహించి నాణ్యతలేని తినుబండారా లు అమ్మే, బేకరీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆకలి అనే పేదవాడికి ఒక్కపూటైన కడుపు నింపుదాం

- 1536 రోజులుగా అభాగ్యులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం








**కరపత్రం ప్రతినిధి వేములవాడ జులై 7**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1536 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో సోమవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న పేదలకు, అన్నార్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదల అన్నదానానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు, తమ్మల సంతోష్, సగ్గు రాహుల్, వంగల శ్రీధర్, ఏరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు